## 265వ అధ్యాయం

# ٢٦٥ - بَابُ جَوَازِ لَعْنِ بَعْضِ أَصْحَابِ الْمَعَاصِي غَيْرِ الْمُعَيَّنِينَ

# నిర్ణీత వ్యక్తి పేరు తీసుకోకుండా అవిధేయతకు పాల్పడేవారినందర్నీ శపించవచ్చు

قَالَ اللهُ تَعَالَى: ﴿أَلَا لَعْنَةُ اللَّهِ عَلَى الظَّالِمِينَ﴾ [هود: ١٨]. وقَالَ تَعَالَى: ﴿فَأَذَّنَ مُؤَذِّنٌ بَيْنَهُمْ أَن لَّعْنَةُ اللَّهِ عَلَى الظَّالِمِينَ﴾ [الأعراف: ٤٤].

وَثَبَتَ فِي الصَّحِيحِ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لَعَنَ اللهُ الوَاصِلَةَ وَالمُسْتَوْصِلَةَ» وَأَنَّهُ قَالَ: «لَعَنَ اللهُ آكِلَ الرِّبَا» وَأَنَّهُ لَعَنَ المُصَوِّرِينَ؛ وَأَنَّهُ قَالَ: «لَعَنَ اللهُ مَنْ غَيَّرَ مَنَارَ الأَرْضِ» أَيْ: حُدُودَهَا؛ وَأَنَّهُ قَالَ: «لَعَنَ اللهُ السَّارِقَ يَسرقُ البَيْضَةَ» وَأَنَّهُ قال: «لَعَنَ اللهُ مَنْ لَعَنَ وَالِدَيْهِ» وَ«لَعَنَ اللهُ مَنْ ذَبَحَ لِغَيْرِ اللهِ»

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "విను! దుర్మార్గులపై దేవుని శాపం పడుతుంది." *(హూద్:18)*

అప్పుడు ప్రకటించేవాడొకడు వారి మధ్య ఇలా ప్రకటిస్తాడు: "ప్రజలను అల్లాహ్ మార్గం నుంచి నిరోధించేవారూ, దానిని వక్రీకరించగోరేవారూ, పరలోకాన్ని తిరస్కరించేవారూ అయిన దుర్మార్గులపై అల్లాహ్ శాపం అవతరించుగాక!" *(ఆరాఫ్:44)*

దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారని సహీహ్ హదీసుల్లో ఉంది: "సవరం పెట్టే స్త్రీని, పెట్టించుకునే స్త్రీని దేవుడు శపించుగాక!" "వడ్డీ తినే వాణ్ణి దేవుడు శపించుగాక!" దైవప్రవక్త (సల్లం) చిత్రాలను రూపొందించేవారిని కూడా శపించారు. ఇంకా ఆయన ఇలా అనేవారు: "భూమి సరిహద్దుల్ని మార్చివేసేవాణ్ణి దేవుడు శపించుగాక!" 'గ్రుడ్డును దొంగిలించే దొంగని దేవుడు శపించుగాక!' 'తన తల్లిదండ్రులకు శాపనార్థాలు పెట్టేవాణ్ణి దేవుడు శపించుగాక!' 'దైవేతరుల కోసం జంతువుల్ని జిబహ్ చేసేవాణ్ణి దేవుడు శపించుగాక!' ' ఈ మదీనా నగరంలో బిద్‌అత్‌ను సృష్టించే లేక బిద్‌అత్‌లను సృష్టించేవారికి శరణు నిచ్చేవాడి మీద దేవుని, దైవదూతల, ఇంకా ప్రజలందరి శాపం పడుగాక!' "అల్లాహ్! రీల్,

وأنَّهُ قَالَ: «مَنْ أَحْدَثَ فِيهَا حَدَثاً، أو آوى مُحْدِثاً، فعَلَيْهِ لَعْنَةُ اللهِ والملائكةِ وَالنَّاس أَجْمَعِينَ» وَأَنَّـهُ قَـالَ: «اللَّهُـمَّ الْعَـنْ رِعْـلاً، وَذَكْوَانَ وَعُصَيَّةَ؛ عَصَوُا اللهَ وَرَسُولَهُ» وَهٰذِه ثلاثُ قَبَائِلَ مِنَ العَرَب وأنَّهُ قَالَ: «لَعَنَ اللهُ اليَهُودَ اتَّخَذُوا قُبُورَ أَنْبِيَائِهِم مَسَاجِدَ». وَأَنَّهُ لَعَـنَ الْمُتَشَبِّهِيـنَ مِـنَ الـرِّجَـالِ بِـالنِّسَـاءِ، والمُتَشَبِّهَاتِ مِنَ النِّسَاءِ بِالرِّجَالِ». وَجَمِيعُ هٰـذِهِ الألفَـاظِ فـي الصحِيـح، بَعْضُهَـا فـي صحِيحَـي البخـاري ومسلـم، وَبَعْضُهـا فـي أَحَدِهِمَا، وَإنَّمَا قَصَدْتُ الاخْتِصَارَ بالإشَارَةِ إليهَا، وَسَأَذْكُرُ مُعظَمَهَا في أَبوابها مِنْ هذا الكِتَابِ، إن شاءَ الله تعالى.

జక్‌వాన్, ఉసయ్యా తెగలను శపించు. వీరు దేవునికీ, ఆయన ప్రవక్తకు అవిధేయత చూపారు." ఇవి మూడూ అరబ్బు తెగలు. దైవ ప్రవక్త (సల్లం) ఇంకా ఇలా అన్నారు: "దేవుడు యూదుల్ని శపించుగాక! వారు తమ ప్రవక్తల సమాధుల్ని ఆరాధనాలయాలుగా మార్చు కున్నారు." ఇంకా దైవప్రవక్త (సల్లం) స్త్రీలను అనుకరించే పురుషుల్ని, పురుషుల్ని అనుక రించే స్త్రీలను కూడా శపించారు.

(పైన పేర్కొనబడిన) ఈ వాక్యాలన్నీ సహీహ్ హదీసుల్లోనివే. వాటిలో కొన్ని సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లిం రెండిట్లోనూ ఉన్నాయి. మరి కొన్ని ఆ రెండిట్లో ఏదో ఒకదానిలో ఉంటాయి. వాటిని సూచించటంలో నేను సంక్షిప్త పద్ధతిని అవలంబించాను. అయితే వాటిలోని చాలా హదీసుల్ని నేను ఈ గ్రంథంలోని విభిన్న అధ్యాయాల్లో ప్రస్తావిస్తాను. ఇన్షా అల్లాహ్!

## ముఖ్యాంశాలు

ఇమామ్ నవవీ (రహ్మాలై) పేర్కొన్న హదీసులు మరియు ఖుర్‌అన్ సూక్తుల ద్వారా బోధపడేదేమిటంటే, దుర్మార్గులపై, అబద్ధాలకోరులపై, బంధువిచ్ఛిత్తికి పాల్పడే మొదలగు వారిపై దేవుని శాపం పడాలని శపించవచ్చుగాని ఎవరో ఒకరి పేరు పెట్టి మరీ శాపనార్థాలు పెట్టడం ధర్మసమ్మతం కాదు. అతను పైకి దుర్మార్గుడిగా, అబద్ధాలకోరుగా, బంధువిచ్ఛిన్నకారిగా కనిపించినా సరే. ఎందుకంటే ఆ శపించబడేవాడు ఒకవేళ తన వల్ల జరిగిన పాపానికి పశ్చాత్తాపం చెంది క్షమాభిక్ష వేడుకుంటే అతను దేవుని దృష్టిలో పాపాత్ముడిగా పరిగణించబడడు. అలాంటప్పుడు అతన్ని శపించటం కూడా సమంజసం కాదు. అందుకని పాపాత్ముడైన ఏ ముస్లింనూ- అతను ఎంత పెద్ద పాపాత్ముడయినా, అలాగే అతను బ్రతికి ఉన్నా లేక మరణించినా సరే- శపించటం ధర్మసమ్మతం కాదు. ఎందుకంటే మరణానికి ముందు అతను స్వచ్ఛమైన తౌబా చేసుకొని ఉంటే దేవుడు అతన్ని క్షమించి ఉండవచ్చు కదా. అందుకని ప్రత్యేకంగా ఒకరి పేరు తీసుకొని శాపనార్థాలు పెట్టకుండా అబద్ధాలకోరుల మీద, దుర్మార్గుల మీద, ఫలనా వారి మీద దేవుని శాపం పడుగాక అని మాత్రమే అనాలి.